





గురువారం 23-4-2026 పేజీలు : 8

# అక్రమ నీటి దందా మల్లేపల్లిలో ట్యాంకర్ల ద్వారా విచ్చలవిడిగా తరలింపు

భూగర్భ జలాలపై ముప్పు-రాత్రింబవళ్లు సాగుతున్న సరఫరా

వాల్టా చట్టానికి తూట్లు-పరిశ్రమలకు సైతం పంపిణీ

అధికారుల మౌనంపై విమర్శలు- వాటర్ ట్యాంకర్లకు అనుమతులు ఉన్నాయా లేవా

4 లో..

కొండాపూర్ ప్రజా జ్యోతి :

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ ప్రాంతంలో అక్రమంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి దందా జోరుగా సాగు తోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మై ఫెయిర్ రోడ్లో ఎలాంటి అనుమతులు లేకుండానే భూగర్బ జలాలను తీసి ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు వాటర్ ట్యాంకర్లకు అనుమతులు ఉన్నాయా లేవా రాత్రింబవళ్లు భారీ సంఖ్యలో వాటర్ ట్యాంకర్లు రాకపోకలు జరుపుతూ భూగర్భ జలాలను విచక్షణారహితంగా విని యోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల భూగర్భ జలాల మట్టం వేగంగా పడి పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...






మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 22 :

నిజమైన ,అర్హత గల జర్నలిస్టుల కే అక్రిడేషన్ కార్డు అందాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మీ సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, అధికారులతో సమావేశం నిర్వహించారు.

మిగతా 5లో...

## ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం

పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలి

- నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు

ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి -నిజమైన, అర్హత గల జర్నలిస్టులకు కార్డులు అందాలి

డెస్క్ జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

మెదక్ జిల్లా మీడియా అక్రిడి టేషన్ కమిటీ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్పర్సన్ ,కలెక్టర్ ప్రతిమా సింగ్



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం

## మహిపాల్ రెడ్డికి ప్రమాదం..

ఆసుపత్రికి తరలింపు

మిగతా 2లో...

# మృత్యు మలుపునకు రక్షణ కవచం

**'ప్రజాజ్యోతి' వార్తకు స్పందన.. వేగ నియంత్రికకు మలుపు వద్ద 'రంబుల్ స్ట్రిప్స్' ఏర్పాటు**



**నర్సాపూర్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి 765డీ పై చిన్న చింతకుంట జంక్షన్ వద్ద పొంచి ఉన్న ప్రమాదాలపై 'ప్రజాజ్యోతి' ప్రచురించిన కథనం ఫలించింది. మార్చి 9వ తేదీన "జాతీయ రహదారిపై.. మృత్యు మలుపు!" అనే శీర్షికతో వెలువడిన కథనానికి జాతీయ రహదారి అధికారులు సానుకూలంగా స్పందించారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఆ ప్రమాదకర మలుపు వద్ద 'రంబుల్ స్ట్రిప్స్' ఏర్పాటు చేసి వేగ నియంత్రణకు చర్యలు చేపట్టారు. **ప్రాతిపదికన చర్యలు..** ఈ మార్గంలో ఊరి లోపలికి వెళ్లే ప్రధాన రహదారి, జాతీయ రహదారి కలిసే చోట ఎటువంటి వేగ నియంత్రణ చర్యలు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని 'ప్రజాజ్యోతి' ఆధారాలతో సహా ఎత్తిచూపింది. ఈ వార్తతో ఎన్‌హెచ్ అధికారులు స్పందించి, మలుపు వద్ద వాహనాల వేగాన్ని తగ్గించేలా రంబుల్ స్ట్రిప్స్‌ను నిర్మించారు. ఫలితంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బంది పడే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు పెద్ద ఊరట లభించింది. **కృతజ్ఞతల వెల్లువా..** ప్రమాద నివారణకు చర్యలు చేపట్టిన అధికారులకు మరియు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'ప్రజాజ్యోతి' దినపత్రికకు చిన్న చింతకుంట గ్రామస్థులు, ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గోడును వినిపించి, మృత్యు మలుపు వద్ద రక్షణ కల్పించినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.



# హైవేపై 'ముంజల' జోరు.. ప్రయాణికులకు చలువ విందు

**వేసవి తాపానికి ప్రకృతి ప్రసాదించిన అమృతం 'తాటి ముంజలు'**

**నర్సాపూర్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :** భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడిపోతుంటే, ప్రకృతి మాత్రం తన ఒడిలో దాచుకున్న చలువ ముంజలను పంచుతోంది. మెదక్--హైదరాబాద్ జాతీయ రహదారి 765డి పై తాటి ముంజల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడుతున్న ప్రయాణికులు, ఈ రహదారి వెంట విక్రయిస్తున్న తాటి ముంజలను కొనుగోలు చేస్తూ కాస్త సేదదీరుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి మెదక్ వైపు ప్రయాణించే పర్యాటకులు ఈ ప్రకృతి సిద్ధమైన 'ఐస్ ఫ్రూట్స్'ను ఆస్వాదిస్తూ దాహార్తిని తీర్చుకుంటున్నారు. **ఆరోగ్యానికి 'ముంజ' రక్షణ..** కృత్రిమ పానీయాల కంటే ప్రకృతి సిద్ధంగా లభించే తాటి ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముంజలలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన తేమను అందించి, ఎండదెబ్బ తగలకుండా కాపాడతాయి. వీటిలో విటమిన్ బి, పొటాషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ సీజన్‌లో తాటి ముంజల విక్రయాల ద్వారా కార్మిక కుటుంబాలకు చేతినిండా ఉపాధి లభిస్తోంది. రసాయనాలు కలిసిన శీతల పానీయాల కంటే, తక్కువ ధరలో లభించే ఈ అమృతాన్ని తీసుకోవడమే ఉత్తమమని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.



# నడిరోడ్డులో ఇల్లు... నరకంగా మారిన గ్రామ రాకపోకలు

**30 గజాల ఆక్రమణతో పంచాయతీ అనుమతులు లేకుండా భారీ నిర్మాణం**





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి), ఏప్రిల్ 22:** వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామంలో జరిగిన అక్రమ నిర్మాణం ఇప్పుడు పెద్ద వివాదానికి దారి తీసింది. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, పంచాయతీ సీసీ రోడ్డుపైనే కాంపౌండ్ వాల్ నిర్మించడం గ్రామ ప్రజల ఆగ్రహాన్ని రగిలిస్తోంది.భారీ బంగ్లా నిర్మాణం చట్టాలను పూర్తిగా ధిక్కరిస్తూ కొనసాగిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల ప్రజల సౌకర్యాలు, భద్రతను పట్టించుకోకుండా నిర్మాణం చేయడం వల్ల రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కరెంటు వైర్లకు కూడా అడ్డంకిగా మారిన ఈ నిర్మాణం ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా, స్థానికుడు రఘువీర్ పంతులు సుమారు 30 గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులు ఐదుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, పంచాయతీ సెక్రెటరీ స్పందించకపోవడం అధికార వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. "నోటీసులు ఉన్నా చర్యలు లేవు. ఇది ఎవరి నిర్లక్ష్యం?అంటూ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. సంబంధిత సెక్రెటరీపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.బాధితుడు రఘువీర్ పంతులు మళ్లీ ఫిర్యాదు చేయడంతో డీఎల్పీవో యాదయ్య బుధవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఇంటి యజమాని ప్రతాప్ రెడ్డి, రామచంద్ర రెడ్డి పై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ,రోడ్డుపైనే ఇల్లు కడితే మేము ఎలా వెళ్లాలి"ఇది గ్రామమా...లేక ఒక్కరి రాజ్యమా"అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని...అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలి.ఆక్రమించిన స్థలాన్ని తిరిగి అప్పగించాలి.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.అని గ్రామస్థులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ దయాకర్ గౌడ్**



కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 22 :గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఎంపీ,ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ తెలిపారు. పోతంశెట్టి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పులబోయిన నర్సమ్మ, స్వామి సర్పంచును , పాలకవర్గం,మరియు గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, మాజీ సర్పంచ్ గడ్డమీది నర్సింలు ,సెక్రటరీ అరుంధతి, హౌసింగ్ ఏఈ సుష్మ,టీ ఏ సుదర్శన్, వార్డు మెంబర్లు నాయికోటి మహిపాల్, చాకలి అశోక్,చిట్యాల రవి, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్, సగినాల రాకేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె

**విధులు బహిష్కరించిన కార్మికులు-**

**డిపోలకే పరిమితమైన బస్సులు**

**ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు**

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**



మెదక్ ప్రతినిధి( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 22 : ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టారు. ఆర్టీసీ జేఏసీ నేతలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మె అనివార్యమైంది.బుధవారం అర్ధరాత్రి నుంచి కార్మికులు విధులు బహిష్కరించడంతో ఎక్కడికక్కడ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. జిల్లాలోని మెదక్, నర్సాపూర్ ఆర్టీసీ డిపో వద్ద తెల్లవారుజామున జేఏసి నేతలతో కలిసి కార్మికులు పెద్ద ఎత్తున బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు భారీ బందోబస్తుతో మోహరించారు. మెదక్ ఆర్టీసీ డిపోలో పోలీసులకు, ఆర్టీసీ కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసు కుంది. బస్సులను డిపోల నుండి బయటకు వెళ్లనివ్వకుండా కార్మికులు అడ్డుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మిక నేతలు మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 30 శాతం ఫిట్మెంట్, నేతన బకాయిల చెల్లింపు చేయాలన్నారు. పీఎఫ్, సీసీఎస్ కు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాల న్నారు.యూనియన్ల పునరుద్ధరణ చేయాలన్నా రు. తెలంగాణ ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి సమస్యలను పరిష్కరించా లని కోరుతూ పలుమార్లు వినతి పత్రాలను అందించినా స్పందన లేకపోవడం శోచనీయమ న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తక్షణం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాల న్నారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తా మని హెచ్చరించారు.కార్మికుల సమ్మెతో ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడింది.సమ్మె ప్రభావంతో బస్సులు నిలిచిపోవడం వలన ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాపారులు, విద్యార్థులు రవాణా గాల్లో పనిచేసే ఉద్యోగులు, సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కాగా ప్రయాణికు లకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై దృష్టి సారించింది. అద్దె బస్సులను నడిపించడంతో పాటు తాత్కాలికంగా కండక్టర్ల నియామకానికి పదో తరగతి ఉత్తీర్ణులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయా డిపో మేనేజర్లు ప్రకటించారు.

# కొండాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు




కొండాపూర్ ప్రజా జ్యోతి :
మండలం కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తాసీల్దార్ అశోక్ , ఎంపీడీవో వేణుగోపాల్,గ్రామ సర్పంచ్ సరిత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగ తాసిల్దార్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, రైతులు యువకులు పాల్గొన్నారు.

# కదలని చక్రాలు

## -- నారాయణఖేడ్‌లో ఆర్టీసీ సమ్మె ప్రభావం



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:నారాయణఖేడ్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతుండడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. నారాయణఖేడ్ డిపో నుంచి రోజుకు 41 ఆర్టీసీ సర్వీసులు, 13 ప్రైవేట్ అద్దె బస్సులు కలిపి మొత్తం 54 సర్వీసులు నడవాల్సి ఉండగా, ప్రస్తుతం సమ్మె ప్రభావంతో బస్సులు కదలక నిలిచిపోయాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిపోలో ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు 24 మంది, రెగ్యులర్ డ్రైవర్లు 64 మంది, కండక్టర్లు 110 మంది ఉన్నప్పటికీ, సమ్మె కారణంగా సేవలు స్తంభించాయి. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ప్రైవేట్ బస్సు సర్వీసులను నడిపేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసుల సహాయంతో ప్రైవేట్ వాహనాలను రోడ్లపైకి తీసుకురావాలని డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం యత్నిస్తున్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక ఆర్టీసీ కార్మికుడు డీఎస్పీ వెంకట్ రెడ్డి కాళ్లు పట్టుకుని సహకారం కోరిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ పరిణామాలతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీగా మోహరించారు.కార్మికులు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఔరంగనగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ

రాయికోడ్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): మండల పరిధిలో ఔరంగనగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి ( ఎంఈఓ) శ్రీ జి. నర్సింలు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యాసం, హాజరు, క్రమశిక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాఠశాలతో సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరుకావాలని, ఇంట్లో కూడా చదువుపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వేసవి లో ఎండ వడాదెబ్బ.. అలసట. వాంతులు నీరసం. కారణం ఏదైనా. జాగ్రత్త వహించడం ముఖ్యం

## డాక్టర్ల సలహాలు సూచనలు పాటించాలి. (ఓ ఆర్ ఎస్ ) మజ్జిగ. తేలిక పాటి. ద్రవ్యాలను సేవించాలి





కల్హే ర్. 22.ఏప్రిల్. ప్రజా జ్యోతి :
వేసవి ఎండ వల్ల వచ్చే అలసట (హీట్ ఎగ్జాస్టన్ లేదా డీహైడ్రేషన్) సాధారణ సమస్య, దీని లక్షణాలు తలనొప్పి, తల తిరగడం, బలహీనత, వాంతులు, చెమట, వేగవంతమైన నాడి వంటివి.పాటించవలసిన పనులు:హైడ్రేషన్: ప్రతి గంటకు 2 గ్లాసుల నీరు, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం, మజ్జిగ, [illegible] తాగండి. కెఫీన్, ఆల్కహాల్ నివారించండి. దుస్తులు ఁ రక్షణ: తేలికైన, వదులు, లేత రంగు దుస్తులు ధరించండి . టోపీ, సన్‌గ్లాసెస్, స్కార్ఫ్ ఉపయోగించండి. సమయ నిర్వహణ: మధ్యాహ్నం 12-4 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకండి. ఉదయం/సాయంత్రం వ్యాయామం చేయండి.ఆహారం ఁ జీవనశైలి: సమతుల్య ఆహారం తీసుకోండి, తగినంత నిద్ర పొందండి, యోగా/ధ్యానం చేయండి.లాభాలు (పాటిస్తే):అలసట తగ్గి శక్తి పెరుగుతుంది, డీహైడ్రేషన్ నివారణ, వడదెబ్బ ప్రమాదం తగ్గుతుంది, మొత్తం ఆరోగ్యం మెరుగవుతుంది.నష్టాలు (పాటించకపోతే):అలసట వడదెబ్బగా మారవచ్చు, జ్వరం, మూర్ఛ, కోమా, ప్రాణాంతక ప్రమాదం రావచ్చు.లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోండి.వేసవి అలసట (హీట్ ఎగ్జాస్టన్ లేదా డీహైడ్రేషన్) కు గృహ ప్రతికారాలు చాలా సులభంగా, సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇవి శరీరాన్ని చల్లబరచి, శక్తిని పెంచుతాయి.ప్రధాన గృహ ప్రతికారాలు:చల్లని నీటి స్నానం: చల్లని నీటితో స్నానం చేయండి. మెడ, చంకలు, గజ్జలకు తడి తుంపిన వస్త్రాలు లేదా ఐస్ ప్యాక్‌లు వేయండి. ఇది శరీర ఉష్ణోగ్రతను త్వరగా తగ్గిస్తుంది.హైడ్రేషన్ పానీయాలు:కొబ్బరి నీరు, పుచ్చాయ రసం, నిమ్మపండు రసం (చక్కెర తక్కువగా), మజ్జిగ లేదా [illegible] తాగండి. ప్రతి గంటకు 1-2 గ్లాసులు తీసుకోండి. కెఫీన్, ఆల్కహాల్ నివారించండి.తేలికైన ఆహారం: పండ్లు (తర్బూజ, కీరదోస), ఆకుకూరలు, తీగకూరలు, యోగర్ట్ తినండి. భారీ, జిడ్డు ఆహారం మానండి.చల్లని ప్రదేశం: నీడలో లేదా ఫ్యాన్ ముందు విశ్రాంతి తీసుకోండి. దుస్తులు వదులు చేసి, తేలికైన కాటన్ వస్త్రాలు ధరించండి.ఇతర చిట్కాలు:యోగా/ధ్యానం: శ్వాస వ్యాయామాలు చేయండి, ఒత్తిడి తగ్గుతుంది.మొక్కలు: ఇంట్లో చల్లని మొక్కలు పెంచుకోండి, గది చల్లగా ఉంటుంది.కర్టెన్లు: తూర్పు-పడమర వైపు కిటికీలకు మందం కర్టెన్లు కట్టండి.లక్షణాలు తీవ్రంగా (జ్వరం, మూర్ఛ) ఉంటే వెంటనే డాక్టర్‌ని సంప్రదించండి. ఈ చిట్కాలు పాటిస్తే అలసట త్వరగా తగ్గుతుంది, ఆరోగ్యం మెరుగవుతుంది.వేసవి అలసట (హీట్ ఫటీగ్ లేదా డీహైడ్రేషన్) తగ్గించడానికి ఆహార చిట్కాలు చాలా సహాయపడతాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేసి, ఎలక్ట్రోలైట్స్‌ను రీచార్జ్ చేస్తాయి, శక్తిని పెంచుతాయి. పాటించవలసిన ఆహార చిట్కాలు: హైడ్రేషన్ పానీయాలు:కొబ్బరి నీరు: పొటాషియం, మెగ్నీషియం అధికం. రోజుకు 1-2 గ్లాసులు తాగండి.నిమ్మరసం: చల్లని నీళ్లలో నిమ్మ రసం, ఉప్పు, చక్కెర కలిపి తాగండి. విటమిన్ జ శక్తి ఇస్తుంది.మజ్జిగ/పెరుగు రసం: డైజెస్ట్ చేయడంలో సులభం, శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.నీటి శాతం ఎక్కువ పండ్లు ఁ కూరగాయలు:పుచ్చకాయ, కీరదోసకాయ, దోసకాయ, నారింజ, పైనాపిల్ -- రోజూ 2-3 స్లైసులు తినండి. డీహైడ్రేషన్ నివారిస్తాయి.చల్లని ఆహారాలు:పుదీనా: పుదీనా చట్నీ, పుదీనా రసం లేదా సలాడ్‌లో వాడండి. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది.ఆకుకూరలు మొలకలు: పాలకూర, సలాడ్‌లు తినండి. తేలికైన భోజనం.ఇతర చిట్కాలు:భారీ, వేయించిన, కారీ ఆహారాలు (జంక్ ఫుడ్, ఆయిలీ ఫుడ్) మానండి.తృణధాన్యాలు (ఓట్స్, బ్రౌన్ రైస్), ప్రోటీన్లు (పప్పు, గుడ్లు, చీజ్) చేర్చండి. శక్తి స్థాయిలు పెంచుతాయి.రోజూ 3-4 లీటర్ల నీరు తాగండి.ఈ చిట్కాలు పాటిస్తే అలసట తగ్గి, రోజంతా ఉత్సాహంగా ఉంటారు.. తీవ్ర లక్షణాలు ఉంటే డాక్టర్ సలహా తీసుకోండి .వేసవి ఎండల వల్ల డాక్టర్ సంప్రదించాల్సిన సమయాలు ఇవి. ముఖ్యంగా అలసట తీవ్రమైతే వెంటనే వైద్య సహాయం తీసుకోండి.వెంటనే డాక్టర్ చూపించుకోవాల్సిన లక్షణాలు:అధిక జ్వరం ([illegible]102[illegible]), చెమట ఆగిపోవడం తల తిరగడం, మతిభ్రమం, గందరగోళం వాంతులు, వికారం, మూత్రం తక్కువ/చీకటి శ్వాస ఆడకపోవడం, గుండె వేగం పెరగడం మూర్ఛ/అపస్మారక స్థితి -- హీట్ స్ట్రోక్ సంకేతం ప్రమాద గ్రూపులు (ఎక్కువ జాగ్రత్తలు):పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు డైబెటిస్, బీపీ, గుండె సమస్యలు ఉన్నవారు అధిక బరువు ఉన్నవారు డాక్టర్ సలహాలు (హైడ్రేషన్ ఁ రికవరీ):ఒరిస్సా /ఇవి ద్రవాలు -- డీహైడ్రేషన్ తీవ్రంగా ఉంటే ఎలక్ట్రోలైట్ టాబ్లెట్స్ (ఎలెక్ట్రల్ వంటివి) రక్త పరీక్షలు (ఎలక్ట్రోలైట్...

# 'బడిబాట' ర్యాలీ. అత్యుత్తమ విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో చదివించండి

## ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ రెడ్డి



కల్హే ర్. 22. ఏప్రిల్. ప్రజా జ్యోతి :
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని కృష్ణాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు తమ పిల్లలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆధునిక పద్ధతుల్లో విద్యను బోధిస్తున్నామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ తరగతులు, ప్రయోగాత్మక బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలలపై మల్లాలని ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందిస్తుందని కష్టమైన కష్టార్జితాన్ని ప్రకటనలతో పరిమితమై ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం కన్నా కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గురుకుల ఎస్.సి.ఎస్.టి.బి సి మైనారిటీ తదితర పాఠశాలలో తమ పిల్లలను జరిపించి నాణ్యమైన పొందగలరని తెలపడం జరిగింది.

# అక్రమ నీటి దందా మల్లేపల్లిలో ట్యాంకర్ల ద్వారా విచ్చలవిడిగా తరలింపు

**భూగర్భ జలాలపై ముప్పు-రాత్రింబవళ్లు సాగుతున్న సరఫరా**

**వాల్టా చట్టానికి తూట్లు-పరిశ్రమలకు సైతం పంపిణీ**

**అధికారుల మౌనంపై విమర్శలు- వాటర్ ట్యాంకర్లకు అనుమతులు ఉన్నాయా లేవా**







**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ ప్రాంతంలో అక్రమంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి దందా జోరుగా సాగు తోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా మై ఫెయిర్ రోడ్లో ఎలాంటి అనుమతులు లేకుండానే భూగర్భ జలాలను తీసి ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు వాటర్ ట్యాంకర్లకు అనుమతులు ఉన్నాయా లేవా రాత్రింబవళ్లు భారీ సంఖ్యలో వాటర్ ట్యాంకర్లు రాకపోకలు జరుపుతూ భూగర్భ జలాలను విచక్షణారహితంగా విని యోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల భూగర్భ జలాల మట్టం వేగంగా పడి పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సరఫరా చేస్తున్న నీటి నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని పేర్కొంటున్నారు. భారీ ట్యాంకర్ల రాకపోకలతో రహదారులు దెబ్బతింటుంద టమేకాకుండా ప్రమాదాలకు కూడా ఆస్కారం ఏర్పడుతోందని స్థానికులు అంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అక్రమంగా సాగుతున్న వాటర్ ట్యాంకర్ల దందాపై తక్షణమే చర్యలు తీసుకుని భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవి ష్యత్తులో తీవ్ర నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అక్రమ నీటి దందా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ పరిశ్రమలప్రాంతంలో వేల లీటర్ల ట్యాంకులలో నీటిని నింపి లారీల ద్వారా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో నివాసాలలో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న బస్తీలలో చిన్న చిన్న ట్యాంకర్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. అక్రమ నీటి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆరో పిస్తున్నారు. స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో స్థానికులు వీరు నిర్వహిస్తున్న దందా పై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగేవారు.. చర్యలు తీసుకునేవారు లేకపోవడంతో అక్రమ వ్యాపారుల నీటి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. **కల్స్ భార్గ్,యూబీ, క్రౌన్ పరిశ్రమలకు తరలింపు** :జిన్నారం మండలంలో సుమారు 5,6 వరకు పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ నీటి వినియోగం చాలా ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకొని అక్రమార్కులు నీటి దందాకు తెరలేపారు. ట్యాంకర్లలో నీటిని నింపుకొని పరిశ్రమలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందిస్తూ అందినకాడికి అక్రమార్కుల నుండి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక దశలో రైతులకు ఆశలు చూపి వారి బోర్ల నుండి నీటిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే పంథా కొనసాగితే వేసవిలో భూగర్భజలాలు పూర్తిస్థాయిలో అడుగంటిపోయి తీవ్ర నీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. **ఒక పర్మిట్ నాలుగు వెండర్లు**:మల్లేపల్లి గ్రామ శివారులో దాదాపు 12 వాటర్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ప్రతి ప్లాంట్కు ఒకే పర్మిట్ ఉండాల్సిన చోట, కొందరు యజమానులు మూడు, నాలుగు పేర్లతో వేర్వేరు వెండర్ల పేర్లపై ట్యాంకర్లను నడుపుతున్నారు. వ్యవసాయ బోర్లు, వ్యక్తిగత బోర్ల నుండి నీటిని తీసుకుని ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో బాటిళ్లలో నింపి విక్రయిస్తున్నారు. కొందరు బల్క్ వాటర్ సప్లై లైసెన్స్ లేకుండానే ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు, నీటిని సరఫరా చేస్తున్నారు. **మీటర్లు లేని వాటర్ ప్లాంట్లు పర్యవేక్షణ ఎక్కడ**:ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రతి ప్లాంట్ వద్ద మీటర్ వ్యవస్థ తప్పనిసరి. రోజుకు ఎన్ని లీటర్ల నీరు తీసుకుంటున్నారో రికార్డు ఉండాలి. ఏ ప్లాంట్లోనూ మీటర్ లేదు. ఎన్ని బోర్లు, ఎంత నీరు తీసుకుంటున్నారో ఎవరూ చెక్ చేయడం లేదు. రెవెన్యూ, గ్రౌండ్ వాటర్ అధికారులు ఈ దందా కళ్లముందే జరుగుతున్నా చూసీ చూడనట్టే వ్యవహరిస్తున్నారు. **వ్యవసాయ భూముల్లోనే వాటర్ ప్లాంట్లు**:ప్రమాణాలు ప్రకారం ఇలాంటి ప్లాంట్లు ఇండస్ట్రియల్ జోన్లో మాత్రమే ఉండాలి. కానీ ఇక్కడ ఎక్కువగా ప్లాంట్లు వ్యవసాయ భూముల్లోనే ఏర్పాటు చేశారు. తాత్కాలిక పర్మిట్లపై భారీ నీటి సరఫరా వ్యవస్థను నడుపుతున్నారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**






# ప్రజల సంక్షేమమే లక్ష్యం

**ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి**

**కొల్చారంలో సింగిల్ పేస్ మోటార్లను ప్రారంభించిన రాజిరెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 22 :**
ప్రజా సంక్షేమానికి ఎల్లపుడు కృషి చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కొల్చారం మండల కేంద్రం కొల్చారం లో ఒకటో వార్డు మరియు ఐదవ వార్డులలో నీటి ఎద్దడి నివారణ కోసం నూతనంగా రెండు బోరుబావులు తవ్వించి వాటిలో సింగల్ ఫేస్ మోటర్లు బిగించి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ దేవనగారి శేఖర్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రం, అంసానిపల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్ ,జలాల్పూర్ సర్పంచ్ దేవ్ సింగ్, ఉపసర్పంచ్ వెంకట నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య పటేల్, సీనియర్ నాయకులు ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, వసంతం ఉపసర్పంచ్ సుధాకర్ అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్ పాషా ,కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం వార్డు సభ్యులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్చారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తేర్పోల్--ఎదురుగూడెంలో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ

**మహిళా సాధికారతకు ప్రభుత్వం శ్రీకారం**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** :గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనాలకు ఆమె బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలే కుటుంబానికి బలమైన పునాది. మహిళ అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల కోసం రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, మహిళల పేరుతో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను వేగంగా అమలు చేస్తున్నాం. మాటల్లో కాదు.. పనుల్లోనే మహిళల సాధికారత చూపిస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్. పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ మల్లేశం. కాంగ్రెస్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ .మల్లారెడ్డి నరసింహులు. రత్నయ్య. నరసింహారావు దేశ్పాండే. పంచాయతీ కార్యదర్శి సతీష్. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అపోలో ఆసుపత్రిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

**రామచంద్రపురం:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం పరామర్శించారు. ప్రస్తుతం మహిపాల్ రెడ్డి హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రికి చేరుకున్న ఈటల, ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.



భగవంతుని కృపతో ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ప్రజా సేవలో చ ు ర ు క ు గా పాల్గొనాలని ఈటల ఆకాంక్షించారు.

# పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి




**మనోహరాబాద్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి ):**
మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోపరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల లు అభివృద్ధి చెందడం జరుగుతుందని ఎంఈఓ వెంకటస్వామి అన్నారు.మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐ క్లీన్ రూం టెక్నాలజీ పరిశ్రమల సహకారంతో విద్యార్థులకు బుధవారం నాడు స్కూలు బ్యాగులు యూనిఫామ్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడి మాట్లాడుతూ పరిశ్రమ జెఎండీ పెద్ది శ్రీకాంత్, మసాటో అండ్ సాన్ ,సచిన్ గో స్వామి, బైజు కు హాజరై విద్యార్థులు అవసరాలు కోసం పరిశ్రమ ను అడగగానే సహకారం లభించడం ఆనందంగా ఉందని అన్నారు.అలాగే విద్యార్థుల సదుపాయాల కోసం బిల్డింగ్ ఒక విద్య వాలంటరీ కూడా ఏర్పాటు కు ఐ క్లీన్ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కందెల రాజనర్సింహా ఉప సర్పంచి రామ్ రెడ్డి పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ,సలీం,మహిపాల్ రెడ్డి,శ్రీకాంత్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**- శివ్వంపేట ఎస్.ఐ.మధుకర్ రెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:**
శివ్వంపేట మండల పరిధిలోని ప్రధాన రహదారులు అంతర్గత రోడ్లపై ధాన్యం ఆరబోయేడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని శివ్వంపేట ఎస్.ఐ.మధుకర్ రెడ్డి అన్నారు, రోడ్లపై ధాన్యం ఆరబోస్తున్న రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై ధాన్యం ఆరబోసిన రైతులతో ఎస్.ఐ. సమావేశమై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యి ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.రాత్రి సమయంలో రోడ్డుపై ఉన్న ధాన్యం కనిపించక తీవ్ర ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో లేదా కల్లాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు.రోడ్లను కల్లాలుగా ఉపయోగిస్తే ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు,వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం

**పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలి**

**- నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు**

**ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి -నిజమైన, అర్హత గల జర్నలిస్టులకు కార్డులు అందాలి**

**డెస్క్ జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా**

**మెదక్ జిల్లా మీడియా అక్రిడి టేషన్ కమిటీ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్పర్సన్ ,కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 22 :**
నిజమైన ,అర్హత గల జర్నలిస్టుల కే అక్రిడేషన్ కార్డు అందాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మీ సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజే శారు. దరఖాస్తులు ఎన్ని వచ్చాయో అని డిపిఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు విధానం, అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ జరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా ఒక ప్రధాన వేదికగా ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందినీ ,అక్రిడిటేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించి, అర్హత ప్రమాణాలు పూర్తిచేసిన అభ్యర్థులకు మాత్రమే కార్డులు జారీ చేయాలన్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పరిశీలించడంతో పాటు, అవసరమైన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలనీ కమిటీ సభ్యులకు సూచించారు.ఎటువంటి అనర్హులకు కార్డులు జారీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మీడియా ప్రతినిధులు సమర్పించే దరఖాస్తుల్లో వృత్తి సంబంధిత ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలనీ తెల్పి చెప్పారు.నకిలీ ధృవపత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు.అక్రిడిటేషన్ కార్డులు పొందిన మీడియా ప్రతినిధులు తమ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ, సమాజానికి బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు.ప్రజలకు నిజమైన సమాచారం అందించడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రచారం చేయడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం వంటి అంశాల్లో మీడియా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలనీ,జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో పారదర్శకతను పాటిస్తూ, ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భూపాల్, కమిటీ సభ్యులు అశోక్, గోపాల్ గౌడ్, దేవరాజ్, శ్రీధర్, ఫరూక్ హుస్సేన్, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస చారి, ఏపీఆర్ఓ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ పాఠశాల మార్గంలో మురుగు నీరు సమస్య

**-ప్రజలకు తీవ్ర ఇబ్బందులు,వెంటనే పరిష్కరించాలి అని కోరుతున్న గ్రామస్తులు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:**
శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలోని హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ మధ్య ఉన్న మార్గంలో తీవ్ర మురుగు నీరు సమస్య నెలకొంది,ఆ కాలనీలో తిరిగే ప్రజలు మురుగు నీళ్లపై నుంచి వెళ్లాల్సి వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై గతంలో మాజీ సర్పంచ్ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది అమలు కాలేదు.అనంతరం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచిన వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కానీ



ఇంతవరకు అమలు కాలేదు,పాఠశాల మార్గంలోని సమస్య ఇంకా అలాగే కొనసాగుతోంది.డ్రైనేజ్ లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ,దోమల సమస్య తీవ్రంగా పెరిగింది.దీంతో గ్రామస్థులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ మార్గంలో ప్రయాణించే వారికి కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,పాఠశాల మార్గంలో డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉపాధి పనుల్లో పారదర్శకత పాటించాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు**

**నర్సాపూర్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**
ఉపాధి హామీ పథకం పనుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న ఫిష్ పాండ్ పనులను, కూలీల హాజరు నమోదు కోసం అమలు చేస్తున్న ఎన్ఎంఎంఎస్ విధానాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలకు ఇబ్బంది



కలగకుండా పని ప్రదేశంలో వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పని దినాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రమాదం.. ఆసుపత్రికి తరలింపు



**రామచంద్రపురం (ప్రజాజ్యోతి ఏప్రిల్ 22, 2026):** పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడ్డారు. మంగళవారం రాత్రి తన నివాసంలో బాత్‌రూమ్ వద్ద కాలు జారి కింద పడిపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఎమ్మెల్యే కాలు జారి పడటంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగానే ఉంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెండు రోజుల పాటు ఆసుపత్రిలో ఉండి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.తాను క్షేమంగా ఉన్నానని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే స్వయంగా వెల్లడించారు. త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజా సేవలోకి వస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ సోషల్ మీడియాలో సందేశాలు పోస్ట్ చేస్తున్నారు.

# పెండింగ్ బోనస్ వెంటనే జమ చేయాలి

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్22:** రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ బోనస్ మొత్తాలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని, ఇటీవల వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.25 వేల చొప్పున ప్రభుత్వం సహాయం అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధర పొందాలని తెలిపారు.సన్న రకం ధాన్యానికి ప్రకటించిన బోనస్ మొత్తాలు కేవలం బ్యానర్లలో కాకుండా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని ఆమె స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.కేంద్రాల వద్ద తూకం వేసినదే తుది లెక్కగా పరిగణించాలి తప్ప, రైస్ మిల్లర్ల వద్ద మళ్లీ తూకం వేయడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని తెలిపారు. అటువంటి తరుగు నష్టాన్ని ప్రభుత్వం భరించాల్సిందేనని చెప్పారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఐకెపి ఏపిఎం సంగీత, పిఎసిఎస్ సీఈఓ దుర్గ గౌడ్, సర్పంచులు కుమ్మరి శివలీల, సతీష్ కుమార్, పద్మ ఎల్లం, స్వప్న, శేఖర్, ధనలక్ష్మి, కుత్బుద్దీన్, శివానంద రెడ్డి, నాయకులు కాంతారావు, నాయికోటి రాజు, ప్రవీణ్ కుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్ తదితరులు, ఐకెపి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసిన గిరిజన సోదరులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ శ్రీ జగదాంబ మాత,శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు,గిరిజన సోదరుల సమక్షంలో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ జగదాంబ మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.అనంతరం శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 29-04-2026 బుధవారం రోజు నుండి 01-05-2026 శుక్రవారం రోజు వరకు వివిధ పూజా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మూడు రోజులపాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,శివ్వంపేట మండలం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్,నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్రామిరెడ్డి,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగౌడ్, భీమ్లా తండా మాజీ ఉపసర్పంచ్ విట్టల్ నాయక్,గిరిజన సోదరులు భీమ్లా,రవి భాస్కర్ దేవేందర్,శ్రీ జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:** శివ్వంపేట మండలం లింగోజిగూడ తాండాకు చెందిన సునావత్ లక్ష్మి బిఖ్య నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ నాయకులు బందారి గంగాధర్.కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మంతూరి రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాయకులు అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్22:** హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు బుధవారం మండలంలో విలేకరుల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఘోష్ కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించాడని అన్నారు హైకోర్టు తీర్పుతో నైతికంగా కేసీఆర్ విజయం సాధించాడని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి వచ్చే ఎన్నికల్లో తానే అధికారంలోకి వస్తానని పగటి కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు కెసిఆర్ వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టుతో మెదక్ జిల్లా వేల ఎకరాలు కు సాగునీరు అందించవచ్చు అన్నారు అలాంటి ప్రాజెక్టు మీద రాజకీయ నిందలు వేయడం రేవంత్ రెడ్డికి సరికాదన్నారు కాంగ్రెస్ పార్టీ పగటి కలలు మాని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లం సతీష్ నవీన్ కుమార్ గుప్తా కాంతారావు నాయకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ బాధావత్ లక్ష్మీరాజు నాయక్

**కురవి,ఏప్రిల్,22,(ప్రజా జ్యోతి ) :** కురవి మండల కేంద్రం గుడి సెంటర్ నందు చలివేంద్రం ప్రారంభించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాధావత్ లక్ష్మీరాజు నాయక్ వేసవికాలన్నీ దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు,దేవాలయానికి వచ్చే భక్తులు వారాంతపు సంతకు వచ్చే గ్రామస్తులకు ఎండ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున దాహం తీర్చడానికి ఏర్పాటుచేసి న్నారు.కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎర్రనాగేశ్వరరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ వేద,వార్డు సభ్యులు నూతక్కి సాంబశివరావు,వీరభద్ర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజు నాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.